క్లుప్తంగా

పల్లె ప్రగతి పనుల పరిశీలన



నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండలంలోని రైతునగర్‌లో చేపట్టిన పల్లె ప్రగతి పనులను గురువారం పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ వెస్లీ తనిఖీ చేశారు. కంపోస్టు షెడ్డు, నర్సరీ, వైకుంఠధామాన్ని పరిశీలించారు. నేషనల్ అవార్డు ఎంపికలో భాగంగా పనులను పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట జెడ్పీ సీఈవో సాయాగౌడ్, డీపీవో శ్రీనివాస్, ఎంపీవో అనిత, భాను ప్రకాష్ ఉన్నారు.

పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం



పిట్లం: మండలంలోని రాంపూర్ గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ నారాయణరెడ్డి ప్రారంభించారు. రూ. 20 లక్షలతో పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్ల సాయిలు, నాయకులు బల్‌రాంరెడ్డి, అనంత్ రెడ్డి, రాజు పటేల్, సాయ గౌడ్, రజాక్, శంకర్, బల్రాజ్, కృష్ణ,బస్వరాజ్ పాల్గొన్నారు.

ఒకే ఈతలో నాలుగు గొర్రె పిల్లలు



భిక్కనూరు: మండలంలోని కాచాపూర్ గ్రామంలో గొర్రె ఒకే ఈతలో నాలుగు గొర్రె పిల్లలకు గురువారం జన్మనిచ్చింది. గొర్రెతో పాటు పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్లు యజమాని చెట్కూరి మహేష్ వెల్లడించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



నిజాంసాగర్: జపాన్ కరాటేలో రాణించిన విద్యార్థులను గురువారం బిచ్కుంద మండల కేంద్రంలో ఎమ్మెల్యే హన్మంత్‌సింధే అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అశోక్‌పటేల్, బీఆర్ఎస్ నాయకులు నాల్చర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ వైస్ చైర్మన్ బీజేపీలో చేరిక



ఎల్లారెడ్డి: బీఆర్ఎస్‌కు చెందిన ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మెన్ ప్రశాంత్‌గౌడ్ గురువారం హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. మండలంలో నిర్వహించిన బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశానికి హాజరైన ఈటల రాజేందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

స్పీకర్ కృషి అభినందనీయం



బాన్సువాడ టౌన్: బాన్సువాడ ఎంసీహెచ్‌కు జీఎఫ్‌హెచ్ఐ అక్రిడిటేషన్ రావడం వెనుక స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కృషి ఎంతో ఉందని మాదిగ సంక్షేమ సమితి జిల్లా ఇంచార్జి డప్పు మేరీ కుమారి పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె బాన్సువాడలో గురువారం స్పీకర్‌ను కలిసి అభినందించారు. కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సమితి సభ్యులు యాదయ్య, సాయిలు, సాయమ్మ తదితరులు ఉన్నారు.

గ్రామానికి పట్టణ శోభ!



భవానీపేట గ్రామంలోని పంచాయతీ భవనం

భవానీపేటలో రైతు వేదిక భవనం

- భవానీపేటలో ఆధునిక హంగులు
- కార్పొరేట్ ఆఫీసు తరహాలో పంచాయతీ భవనం
- ఆహ్లాదకరంగా రైతు వేదిక, కూరగాయల మార్కెట్

కుటుంబాలు	1,234
జనాభా	5,934

మాచారెడ్డి: గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధిలో పట్టణాన్ని తలదన్నే రీతిలో దూసుకెళ్తున్నాయి. మండలంలోని భవానీపేట గ్రామంలో ఉన్న పంచాయతీ భవనాన్ని చూస్తే ఔరా అనే రీతిలో నిర్మించారు. అంతేకాకుండా రైతు వేదిక, కూరగాయల మార్కెట్‌ను సైతం ఆధునిక హంగులతో నిర్మించారు. గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా అభివృద్ధి వైపు దూసుకెళ్తుండటంతో భవానీపేట సర్పంచ్ మద్దెల రాజు వరుసగా రెండు సార్లు జాతీయ కార్యశాలలకు ఎంపికయ్యారు.

శిథిలావస్థకు చేరిన పంచాయతీ భవనం స్థానంలో రూ.30 లక్షలు ఖర్చు చేసి ఆధునిక హంగులతో కొత్తగా భవనాన్ని నిర్మించారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో పచ్చని గడ్డి, ఆహ్లాదాన్ని పంచే మొక్కలు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. కార్యాలయంలో సర్పంచ్, కార్యదర్శులకు ప్రత్యేక గదులతో పాటు సమావేశపు గది విశాలంగా నిర్మించారు. అదేవిధంగా రూ.28 లక్షలతో రైతు వేదికను నిర్మించి అందంగా తీర్చిదిద్దారు. రైతు వేదిక ఆవరణను పచ్చదనం కప్పేలా మొక్కలు నాటారు. దీంతో అక్కడికి వచ్చిన వారు కాసేపు సేదతీరాల్సిందే. వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి రైతులతో సమావేశాలు నిర్వహించేందుకు గాను విశాలమైన హాలు, అందులో సకల సౌకర్యాలు కల్పించారు.

ఊరంతా విద్యుత్ కాంతులు

కామారెడ్డి–సిరిసిల్లా రహదారి నుంచి భవానీపేట గ్రామం చివరి వరకూ విద్యుత్తు స్తంభాలకు వీధి లైట్లు ఏర్పాటు చేయడంతో రాత్రిపూట గ్రామం కాంతులతో వెదజల్లుతోంది. రైతులు పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు వీలుగా రూ.15 లక్షలతో గోదాం, రూ.16 లక్షలతో మార్కెట్ నిర్మించారు. రైతులు పండించిన కూరగాయలు అమ్ముకునేందుకు ఏర్పాట్లు చేశారు. గ్రామంలో రూ. 55 లక్షలతో ప్రధాన వీధుల్లో సిమెంట్ రోడ్లు వేశారు. రూ.12 లక్షలతో వైకుంఠధామం నిర్మించి అవసరమైన సౌకర్యాలు కల్పించారు.

గ్రామస్తుల సహకారం



అభివృద్ధికి గ్రామస్తుల సహకారం మరువలేం. స్థానికులతో చర్చించిన తర్వాతే పనులు చేపట్టేందుకు ముందుకెళ్తున్నా. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీపీ నర్సింగరావ్ సహకారం ఎనలేనిది. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న అందరికీ కృతజ్ఞతలు.

–మద్దెల రాజు, సర్పంచ్, భవానీపేట

మార్కెట్‌తో ఇబ్బందులు తప్పాయి



ఎక్కడో ఎక్కడో చెట్టు కింద కూర్చొని కూరగాయలు విక్రయించేవాళ్లం. గ్రామంలో కొత్త మార్కెట్ నిర్మించిన తర్వాత ఇబ్బందులు తొలగాయి. యార్డులో అమ్ముకునే అవకాశం కలిగింది. అందరూ అక్కడే వరుసగా కూర్చుని కూరగాయలు అమ్ముతారు.

–బెస్త నర్సింలు, భవానీపేట

కూలీల సంఖ్య పెంచాలి

గాంధారి: ఉపాధి పనుల్లో కూలీల హాజరు శాతం పెంచాలని డీఆర్‌డీవో సాయన్న సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన మండలంలోని చద్మల్ తండాలో జరుగుతున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూలీలు చేసిన పనులకు సరియైన కొలతలు తీసుకోవాలని, కూలీలు నష్టపోకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు.

నాగిరెడ్డిపేట: ఉపాధి హామీ పథకం పనుల కోసం ఎక్కువ మంది కూలీలు హాజరయ్యేలా చూడాలని ఎంపీడీవో రఘు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. మండలంలోని గోలిలింగాల చెరువులో చేపడుతున్న ఫిష్‌పాండ్ తవ్వకం పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరుకు సంబంధించిన మస్టర్లను తనిఖీ చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి మహేష్‌గౌడ్, ఫీల్డ్‌అసిస్టెంట్ లింగంగౌడ్ ఉన్నారు.



చద్మల్‌తండాలో పనులను పరిశీలిస్తున్న సాయన్న



గోలిలింగాలలో ఎంపీడీవో రఘు..

నట్టల నివారణ మందు వేయించాలి

భిక్కనూరు: గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేయించాలని ఎంపీపీ గాలిరెడ్డి సూచించారు. మండలంలోని తిప్పాపూర్‌లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి దేవేందర్, సర్పంచ్ స్వామి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ద్యావర సాయిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్: మండలంలో రుద్రారం, వెల్లుట్లపేట గ్రామాల్లో జీవాలకు నట్టల నివారణ మందు వేసినట్లు మత్తమాల పశువైద్యాధికారి అర్చన, సర్పంచ్ సత్తయ్య తెలిపారు.

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేసినట్లు సర్పంచ్ పైడి జానకి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సంకరి లక్ష్మి రాజలింగం, ఎడ్ల రేణుకా నర్సింలు,పశువైద్యసహాయకుడుకిషోర్ పాల్గొన్నారు.



తిప్పాపూర్‌లో గొర్రెలకు మందు వేస్తున్న సిబ్బంది

పెద్దకొడప్‌గల్: మండలంలోని వడ్లం గ్రామంలో పశువుల వైద్యాధికారి పండరి నాథ్ ఆధ్వర్యంలో గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. జీవాలకు మందు తప్పనిసరి అని పేర్కొన్నారు.

మద్నూర్: డోంగ్లీ మండలంలోని మల్లాపూర్‌లో గురువారం నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని డీసీసీబీ జిల్లా డైరెక్టర్ శ్రీరాం పటేల్ ప్రారంభించారు. కార్యాక్రమంలో పశు వైద్యాధికారి వినీత్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శశాంక్‌పటేల్, ఎంపీటీసీ దీన్‌దయాల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి

గాంధారి: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆ పార్టీకి చెందిన ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇన్‌చార్జి సుభాష్‌రెడ్డి కోరారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా గురువారం ఆయన పేట్‌సంగెం, మాతుసంగెం, గుడివెనుక తండా తదితర గ్రామాల్లో పర్యటించారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటా వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కామెల్లి బాల్‌రాజు, లైన్ రమేష్, మధార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత సుభాష్ రెడ్డి

కంటి పరీక్షలు చేయించుకోవాలి



ఎంపీపీ మాధవికి కంటి పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఎల్లారెడ్డి: మండలంలోని హాజీపూర్ గ్రామంలో సర్పంచ్ చాందీబాయితో కలిసి ఎంపీపీ మాధవి కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ అక్కడే కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

సదాశివనగర్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గని అనసూయ, జెడ్పీటీసీ కమిలి నర్సింలు సూచించారు. వజ్జపల్లి గ్రామంలో కంటివెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. సర్పంచ్ నర్సయ్య, ఉప సర్పంచ్ ప్రభాకర్ రావు, ఏఎంసీ చైర్మన్ సాయిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్, ఎంపీడీవో సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



వజ్జపల్లిలో..

నాగిరెడ్డిపేట: మండలంలోని లింగంపల్లికలాన్‌లో ఎంపీపీ రాజ్‌దాస్, జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కుమార్‌తో కలిసి కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. 18 ఏళ్లు నిండిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని వారు సూచించారు.

భిక్కనూరు: మండలంలోని మోటాట్‌పల్లిలో సర్పంచ్ మోటాటి రాజేశ్వరి, ఎంపీటీసీల ఫోరం మండల కన్వీనర్ ద్యావరసాయి రెడ్డి కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు.

కామారెడ్డి రూరల్: మండలంలోని లింగాయిపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ అపర్ణరవి ప్రారంభించారు.

నాగిరెడ్డిపేట: మండలంలోని మాసాన్‌పల్లిలో వచ్చే నెల ఒకటో తేదీన ప్రారంభించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ శ్రీనివాస్ సూచించారు.

చెక్కుల పంపిణీ

పిట్లం: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పలువురి లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాసరి రమేస్, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, నాయకులు జొన్న శ్రీనివాస్‌రెడ్డి, రహ్మాతుల్లా, కరీం, బాబు పాల్గొన్నారు.

లింగంపేట: మండల కేంద్రానికి చెందిన సంగన్నగారి పద్మ కుటుంబ సభ్యులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేశ్ అందజేశారు. ఆమె కొంత కాలంగా కిడ్నీ సమస్యతో హైదరాబాదులోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సిద్దారెడ్డి, ముదాం సాయిలు పాల్గొన్నారు.



పిట్లంలో చెక్కు ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కల్లు నమూనాల సేకరణ

రాజంపేట: మండలంలోని రాజంపేట, బస్వన్నపల్లి, సోమారం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి వాటి నమూనాలు సేకరించినట్లు ఎక్సైజ్ సీఐ పోతిరెడ్డి తెలిపారు. సేకరించిన నమూనాలను నిజామాబాద్ ల్యాబ్‌కు పంపినట్లు పేర్కొన్నారు.



కల్లు నమూనాలను సేకరించిన ఎక్సైజ్ సిబ్బంది

ఆధ్యాత్మికం

వైభవంగా దుర్గామాత ఆలయ వార్షికోత్సవం



నాగిరెడ్డిపేట: మండలంలోని బొల్లారం దుర్గామాత ఆలయ ఏడవ వార్షికోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గడ్డం ప్రభునారాయణ, శాంతభాయి దంపతులు హోమం నిర్వహించారు. పలువురు భక్తులు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు.

ప్రతివారం అన్నదానం



భిక్కనూరు: మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద ఉన్న హన్‌మాన్ ఆలయంలో సాయిహన్‌మాన్ సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి గురువారం అన్నదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సాయి హనుమాన్‌సేవా సమితి ప్రతినిధులు కొండూరి శ్రీనివాస్, బొందుగుల రవీందర్, దన్నారపు శ్రీరాం, నీల బాల్‌రాజు, నీల అరవింద్, బొందుగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

యాదాద్రికి పాదయాత్ర

నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ గుడిమేట్ మహారాజ్ ఆధ్వర్యంలో సుంకిని గ్రామం నుంచి యాదాద్రి వరకు చేపట్టిన పాదయాత్ర గురువారం మండల కేంద్రానికి చేరుకుంది. మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్ వారికి ఆర్థిక సహాయం చేశారు.



ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



నాగిరెడ్డిపేట: మండలంలోని మాల్తుమ్మెదలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొన్నారు. మూడు రోజులుగా ఆలయంలో ప్రత్యేకపూజలు, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజ్‌దాస్, జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ నారాయణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలి



సదాశివనగర్: భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పున్న రాజేశ్వర్ అన్నారు. గురువారం మండలంలోని తిర్మన్‌పల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పెసరి సాయిలు, జిన్న నాగయ్య, అశోక్ పాల్గొన్నారు.

గుడిమెట్ మహరాజ్‌కు సన్మానం



నిజాంసాగర్: దెగ్లూర్ నుంచి కొలాను పాక వరకు పాదయాత్ర చేపడుతున్న గుడిమెట్ మహారాజ్‌ను గురువారం బిచ్కుందలో జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే సన్మానించారు. దైవ భక్తితో పాదయాత్రను కొనసా గిస్తున్న స్వామిజీ సేవలు మరువలేని వని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

13న ఊరడమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



కామారెడ్డి టౌన్: కామారెడ్డి వీక్లీ మార్కెట్ వద్ద నూతనంగా నిర్మించిన ఊరడమ్మ ఆలయంలో వచ్చే నెల 13న విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నట్లు విగ్రహ పట్టణ అభివృద్ధి సంఘం సభ్యులు వెల్లడించారు. గురువారం స్థానిక పెద్దమ్మ ఆలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి సంఘం ప్రతినిధులు గెరిగంటి లక్ష్మీనారాయణ, రామారెడ్డి సాయిలు, కుంబాల ప్రభాకర్, కారంగుల రాజిరెడ్డి, అన్మండ్ల సురేష్, తాడ్వాయి నర్సింలు, బండారి రాజాగౌడ్ పాల్గొన్నారు.

26న యోగా కార్యక్రమం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డిలోని ఎస్ఎస్‌వై యోగా కేంద్రం ఆధ్వర్యంలో 26న జంగంపల్లి చెరువు వద్ద యోగా, మట్టి సాన్నాలు నిర్వ హిస్తున్నట్లు యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.రాంరెడ్డి, పి.అంజయ్య పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

ఇసుక వేలం

నిజాంసాగర్(జుక్కల్): అనుమతి లేకుండా తరలిస్తూ పట్టుబడ్డ ఇసుకను జుక్కల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద వేలం వేశారు. పాటలో రూ2.26 లక్షలకు ఇసుకను దక్కించకున్నారని ఎస్సై మురళి తెలిపారు. తహసీల్దార్ గణేశ్, బీఆర్ఎస్ నాయకులు నీలుపటేల్, గంగాధర్ పాల్గొన్నారు.



వేలం పాట నిర్వహిస్తున్న ఎస్సై మురళి

సంక్షిప్తం

కాంగ్రెస్ నేతలకు సన్మానం

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలో గురువారం ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన శుభకార్యానికి హాజరైన ఏఐసీసీ కార్యదర్శి శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌లను జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. నాయకులు పండ్ల రాజు, శ్రీనివాస్, గోనే శ్రీనివాస్, పాత శివకృష్ణమూర్తి, వైద్య కిషన్‌రావు, లక్కపత్ని గంగాధర్ తదితరులున్నారు.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

మాచారెడ్డి: మండలంలోని ఘన్‌పూర్(ఎం)లో సర్పంచ్ సల్లలత సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్ చారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌నకు ఎంపిక

ఎల్లారెడ్డిరూరల్: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు బాధతే కదం స్కాలర్‌షిప్‌నకు ఎల్లారెడ్డి మోడల్ డిగ్రీ కళాశాల ఫస్టియర్ విద్యార్థిని అమీలా ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఏడాదికి రూ. 30 వేలు చొప్పున మూడేళ్ల పాటు స్కాలర‌షిప్ అందుతుందని ఆయన వెల్లడించారు.

వార్షిక కార్యాచరణ ప్రణాళికపై శిక్షణ

భిక్కనూరు: మండల కేంద్రంలోని మహిళ సమాఖ్యలో వార్షిక కార్యాచరణ ప్రణాళికపై గురువారం శిక్షణ ప్రారంభించారు. గ్రామ సంఘాల సంస్థాగత నిర్మాణం, అర్థిక అభివృద్ధి, జీవనోపాదులు తదతర వాటిపై ప్రణాళిక తయారీపై అవగాహన కల్పించారు. ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్, ఏపీఎం శ్రీనివాస్, డీఎంజీ రామచంద్రాగౌడ్, సీసీలు వెంకటేష్, జయశ్రీ, రాజేశ్వరీ, క్రిష్ణ మాధురి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని బిక్కనూర్ గ్రామంలో ఉపాధిహామి పనులను సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.

సంఘ సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలి

రాజంపేట: మండల ఐకెపి సంఘ సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఏపిఎం సాయిలు అనానరు. గురువారం మండల కేంద్రంలో మహిళా సంఘ సభ్యులకు సమైక్య సమేవేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ నిధిలో 98 శాతం లోన్ రికవరి సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆదే విధంగా ఫిష్ ఫాండ్ యూనిట్ ఏర్పాటు చేసుకోవడం, డైరీ గేదెల పెంపకం లోన్స్ ల ను సంఘ సభ్యులు సద్వినియోడం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు లక్ష్మి,సీసీలు శ్రీనివాస్, సాయిలు, రమేష్ , భాగయ్యల తదితరులు పాల్గోన్నారు.

అసోసియేట్ అధ్యక్షుడిగా నియామకం

కామారెడ్డి అర్బన్: ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా కామారెడ్డికి చెందిన వంగాల విశ్వనాథం ఎన్నికయ్యారు. బుధవారం ఆయన్ను సంఘ సభ్యులు సన్మానించారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం తన వంతు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నిట్టు విఠల్‌రావు, ప్రతినిధులు గంగాగౌడ్, మల్లేషం, రాంమోహన్ పాల్గొన్నారు.

బీఎస్పీ జోనల్ కన్వీనర్‌గా నియామకం

లింగంపేట: మండల కేంద్రమైన లింగంపేటకు చెందిన వసంతను బీఎస్పీ జోనల్ కన్వీనర్‌గా నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాలరాజు తెలిపారు. బహుజనులకు రాజ్యాధికారం సాధించే దిశగా పని చేయాలని ఆమెకు సూచించారు.